విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో సంత్ గాడ్గే బాబా 147వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ సంత్ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. క్రాంతికుమార్ మాట్లాడుతూ గాడ్గే బాబా ఆధ్యాత్మిక విషయాలను బోధించడంతో పాటు సాంఘిక సమస్యల గురించి ప్రజల్లో చైతన్యం కలిగించడం, సేవా కార్యక్రమాలు చేపట్టడం చేసేవారన్నారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ బహుజన ఫంట్ నాయకులు తాడికొండ నరసింహరావు, బీసీ విద్యార్థి విభాగం అధ్యక్షులు వెంకట సుబ్రహ్మణ్యం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంత రావు, బీసీ నాయకులు సుభాష్, బంగారయ్య పాల్గొని నివాళులర్పించారు.

తరగతుల విలీనం రద్దు చేయాలి: ఏపీటీఎఫ్

విశాలాంధ్ర-గుంటూరు: పాఠశాలల మూసివేత మానుకొని ప్రాథమిక పాఠశాలల నుంచి 3, 4, 5 తరగతులు ఉన్నత పాఠశాలలో కలిపిన విలీన ప్రక్రియను రద్దు చేయాలని ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు కె.బసవలింగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలీన ప్రక్రియ వలన ప్రభుత్వ పాఠశాల నుంచి 4 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ బాట పట్టారన్నారు.

ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని తాలూకా కేంద్రాల్లో చేపట్టిన ఉపాధ్యాయులు ధర్నాలో భాగంగా గుంటూరు పాత తాలూకా కేంద్రం వద్ద ఏపీటీఎఫ్ గుంటూరు జోన్ కన్వీనర్ పి.నాగశివన్నారాయణ అధ్యక్షతన జరిగిన ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బసవలింగారావు మాట్లాడుతూ నూతన విద్యావిధానం పేరుతో విద్యా సంస్కరణలు చేపట్టి 3, 4, 5 తరగతులను సమీపంలోని ఉన్నత పాఠశాలలో విలీనం చేసినప్పుడు ఉపాధ్యాయ సంఘాలు, తల్లిదండ్రులు ఆందోళన చేస్తే ప్రభుత్వ పెద్దలు ఏఒక్క పాఠశాలను మూసివేయమని చెప్పి ఇప్పుడు 10 మంది లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలు మూసివేయాలని చెప్పడం ముందిచ్చిన మాట ఏమైందని ప్రశ్నించారు. గత 10 నెలలుగా పీఎఫ్ రుణ బకాయిల చెల్లింపులు చేయలేదని ఒక్క ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే రూ.100 కోట్లు వరకు పీఎఫ్ రుణ, తుది చెల్లింపులు చేయాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందంటూనే కనీసం 1వ తేదీన జీతాలు చెల్లించకపోవడం ఉపాధ్యాయులను వేధించడమేనన్నారు.

16 నెలలుగా ఏపీజీఎల్ఐ బకాయిలు చెల్లించలేదన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్, జాతీయ పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి.నాగరాజు ధర్నాకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కుంబా శ్రీనివాసరావు, పి.బాలరాజు, సుబ్బారావు, సుఖుర్, సత్యనారాయణ, విజయశ్రీ, రుక్మిణి, సునీత, రమాదేవి, పద్మాలత, శర్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నివీర్ పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తులు

విశాలాంధ్ర-గుంటూరు: ఇండియన్ ఆర్మీ అగ్నివీర్‌లో వివిధ పోస్టుల నియామకాలకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ డైరెక్టర్ కల్నల్ పునీత్ కుమార్ తెలిపారు. గుంటూరు శ్యామలనగర్‌లోని ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 8వ తరగతి, ఐటీఐ, 10+2/ఇంటర్‌మీడియట్ విద్యార్హతతో 17 1/2 సంవత్సరాల నుంచి 21 సంవత్సరాల వయస్సు కల్గిన అభ్యర్థులు నుంచి అగ్నివీర్ టెక్నికల్, నాన్ టెక్నికల్, క్లర్క్, స్టోర్ కీపర్, ట్రేడ్స్‌మెన్ పోస్టుల నియామకాలకు మార్చి 15 వరకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు, వైఎస్సార్ కడప, కర్నూలు, చిత్తూరు, నంద్యాల, తిరుపతి, అనంతపురం, అన్నమయ్య, శ్రీ సత్య సాయి జిల్లాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తొలిసారిగా ఆన్‌లైన్ ద్వారా ఆర్మీలో వివిధ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో పరీక్షకు ముందు 10 నుంచి 14 రోజుల్లోపు ఆన్‌లైన్‌లో అడ్మిట్ కార్డులు ఉంచడం జరుగుతుందన్నారు. అడ్మిట్ కార్డులో పరీక్షా కేంద్రం వివరాలు ఉంటాయన్నారు. గుంటూరులో పది పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. సుబేదార్ మేజర్ ఋషికేశ్ సింగ్ పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఘనత సీఎం జగన్‌దే

విశాలాంధ్ర-మంగళగిరి: దేశ రాజకీయ చరిత్రలోనే మునుపెన్నడూ ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అన్ని వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందని ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి పేర్కొన్నారు. నగరంలోని ఆటోనగర్‌లో గల ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమది బీసీల పార్టీ అని చెప్పుకునే తెలుగుదేశం పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీవర్గాల ప్రజలను 40 సంవత్సరాలుగా తమ చెప్పు చేతల్లో ఉంచుకొని అణగారిన వర్గాలుగా, అణిచివేత వర్గాలుగా, ప్రాధాన్యత లేని వర్గాలుగా దిగజార్చి తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుందని విమర్శించారు. అతి చిన్న వయసులోనే రాష్ట్ర ప్రయోజనాల కోసం సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి ఐదు కోట్ల ప్రజల స్థితిగతులను తెలుసుకున్న జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టగానే నిరంతరం శ్రమిస్తూ ఆదర్శవంతమైన సీఎంగా పేరుగాంచారని కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాల కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ను 40 కూటములు కలిసి వచ్చినా ఏమీ చేయలేవని, 2024, 2029 ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించడం ఖాయ మన్నారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ పరిపాలనలో విప్ల వాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. దుగ్గిరాల ఎంపీపీ సంతోష రూపవాణి, పట్టణ పార్టీ కన్వీనర్ మునగాల మల్లేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు డీవీఆర్, ఎండీ ఫిరోజ్, ఆకురాతి రాజేష్ పాల్గొన్నారు.

శ్రీశ్రీ సంత్ గాడ్డే బాబా అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: బహుజనులు సంత్ గాడ్గే బాబా అడుగుజాడల్లో నడవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవా సంఘం అధ్యక్షులు జూపూడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక కాకుమానువారితోట 5వలైనులోని యానాది స్కూల్ సెంటర్ నందు ఏపీ రాష్ట్ర రజక జనసేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ సంత్ గాడ్గే బాబా 147 జయంతి సభ గురువారం ఘనంగా నిర్వహించారు. సంత్ గాడ్గే బాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జూపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేశారన్నారు. పిల్లలను చదివించుకున్నప్పుడే తమ జీవితాలు ఉన్నత స్థాయికి ఎదుగుతాయన్నారు. ఆయన ఆశయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్లో తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, బహుజనులు ఆయన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. జీఆర్ భగత్‌సింగ్ మాట్లాడుతూ మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబా త్యాగాల వలనే సమాజంలో బహుజనులు చైతన్యమయ్యారని, వారి ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు బహుజనులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉగ్గం సాంబశివరావు, నూతక్కి ఏడుకొండలు, గంటా ప్రభుదాస్, వట్టికూటి సాంబయ్య పాల్గొన్నారు.

నాడు-నేడు కింద పనులు చేపట్టాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ఫిరంగిపురం నందు ఉన్న బీసీ హాస్టల్‌ను, తుళ్లూరులో ఉన్న బీసీ హాస్టల్‌ను నాడు-నేడు క్రింద పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని హాస్టల్స్ వార్డెన్స్ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిని కోరారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి తమ నియోజకవర్గ కార్యాలయం నందు బీసీ సంక్షేమ వసతి గృహాలను, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, విద్యార్థుల వసతులు తదితర అంశాలపై రివ్యూ చేశారు. అనంతరం ఏపీ సీడబ్ల్యూఓ భవానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషాలు ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిని కలిసి బీసీ సంక్షేమ శాఖ హాస్టల్ ఉద్యోగుల సమస్యలను వివరించారు. ఏపీ జీఈఎ జిల్లా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, నగరశాఖ అధ్యక్షులు మహబూబ్ బాషా, నగరశాఖ ఉపాధ్యక్షులు నాగభూషణం, సుమిత్రా దేవి, ఆర్.శ్రీను, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-తాడేపల్లి: విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి వారి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం తాడేపల్లిలోని ఓ హోటల్‌లో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ లేళ్ల అప్పిరెడ్డి, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరు హనుమంతరావు ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల యొక్క సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్య అతిథులకు వివరించారు. సమస్యలపై స్పందించిన సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో తప్పకుండా విశ్వబ్రాహ్మణుల సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం జగన్ చరిత్రలో నిలిచిపోయేలా బీసీలకు ఎంతో మేలు చేశారని సభకు అధ్యక్షత వహించిన పావులూరి హనుమంత రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్య సంఘం ప్రధాన కార్యదర్శి దువ్వూరి నరసింహారావు, కోశాధికారి సింహాద్రి ధనుంజయచారి, కె సన్నాయి దాసు, ఏం మనోహర్, శివకోటి వాసు, కె నంద మీరా ప్రసాద్, వినుకొండ సుబ్బారావు, దర్ల పాపయ్య, చారి, మహిళా కమిటీ చైర్మన్ అంగలకుటి సుశీల, 26 జిల్లాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ ఇంటర్ కనెక్షన్, లీకుల మరమ్మతు పనులు పూర్తి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలో మెరుగైన త్రాగునీటి సరఫరా జరిగేందుకు 800 దయా పైప్ లైన్ నుండి 900 దయా పైప్ లైన్ కు మార్చే ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఇంటర్ కనెక్షన్ పనులు నగర కమిషనర్ ఆదేశాల మేరకు నిర్దేశిత సమయంలో పూర్తి చేసామని నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ఇంటర్ కనెక్షన్ పనులు బుధవారం మొదలు పెట్టి, నిర్దేశిత సమయం అయిన గురువారం రాత్రికి పూర్తి చేశామన్నారు. ఇంటర్ కనెక్షన్ పనులతో పాటు ప్రధాన పైప్ లైన్ల మీద గుర్తించిన లీకుల మరమత్తులు కూడా పూర్తి చేశామని పేర్కొన్నారు. హెడ్ వాటర్ వర్క్స్ నుండి నెహ్రూ నగర్, నెహ్రూ నగర్ నుండి హెచ్.ఎల్.ఆర్.లకు గురువారం రాత్రికి పంపింగ్ చేస్తామని, శుక్రవారం ఉదయం పాక్షిక సరఫరా, సాయంత్రం నుండి యధావిధిగా నగరంలో త్రాగునీటి సరఫరా జరుగుతుందని తెలిపారు.

మీడియా డివైజ్ ఫీజుల వసూళ్లు వేగవంతం చేయాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: అడ్వర్టైజింగ్ బోర్డు, హోర్డింగ్ ఏజన్సీల నుండి మీడియా డివైజ్ డిస్ప్లే ఛార్జీల బకాయిల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసి, ఏ.సి.పి., టి.పి.ఎస్.లకు భాధ్యతలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని సిటి ప్లానర్‌ని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. మీడియా డివైజ్ ఫీజుల వసూళ్ల వేగవంతం చేయాలని, బకాయిల వసూళ్ళపై పట్టణ ప్రణాళిక అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. ప్రత్యేక బృందాల ద్వారా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, ఫీజులు చెల్లించని వారి బోర్డ్‌లను తొలగించాలని స్పష్టం చేశారు. సిటి ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, ఏ.సి.పి.లు కాలేష, బాబురావు, అశోక్ కుమార్, అజయ్ కుమార్, సూపరిండేంట్ ప్రసాద్, టి.పి.ఎస్.లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

డాక్టర్ నరేంద్రరెడ్డి సేవలు మరువలేం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గా ఉన్నంతకాలం తన కుటుంబానికి డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి అందించిన వైద్య సేవలను ఎన్నటికీ మరువలేమని గవర్నర్ బిశ్వభూషణ్ హరి చందన్ తెలిపారు. చత్తీస్‌ఘడ్ గవర్నర్‌గా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన హరిచందన్‌కు డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. తనతో పాటు ఛత్తీస్‌ఘడ్‌కు రావాల్సిందిగా కోరడంతో డాక్టర్ నరేంద్రరెడ్డి బిశ్వభూషణ్ హరి చందన్‌తో కలిసి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గవర్నర్ హరి చందన్ ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ బాగాల్‌కు పరిచయం చేశారు. అక్కడికి వచ్చిన వారితో డాక్టర్ నరేంద్రరెడ్డి అందించిన వైద్య సేవలను కొనియాడారు. ఏ సమయంలో సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి తన దగ్గరకు వచ్చేవారిని అన్నారు. ప్రధానంగా తమ కుటుంబం కోవిడ్ బారినపడిన సమయంలో దగ్గరుండి తనను హైదరాబాదు తీసుకువెళ్లి వైద్య సేవలు అందించారని కొనియాడారు. అలాగే తన భార్యకు మోకీలు మార్పిడి శస్త్ర చికిత్స జరిగిన సమయంలో దగ్గరుండి అన్ని రకాల వైద్య సేవలు అందించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మామూలు నడకవచ్చేలా చేశారని డాక్టర్ నరేంద్ర రెడ్డిని అభినందించారు.

'కన్నా' నివాసం వద్ద సందడి

విశాలాంధ్ర-గుంటూరు: మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గురు వారం టీడీపీలో చేరుతున్న నేపథ్యంలో గుంటూరు కన్నావారి తోటలోని ఆయన నివాసం వద్దకు అనుచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా సందడి సందడిగా మారింది. జై కన్నా జైజై కన్నా అంటూ నినాదాలతో మారుమోగింది. ఉమ్మడి గుంటూరు జిల్లా(గుంటూరు, పల్నాడు, బాపట్ల) నుంచి ఆయన అనుచరులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి రావడంతో ఆ ప్రాంతమంతా కోలాహలం నెలకొంది. గురు వారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరేందుకు తన నివాసం నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు బయలుదేరారు. తొలుత టీడీపీ నాయకులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, పిల్లి మాణిక్యాలరావు, కోవెలమూడి నాని, దేగల ప్రభాకర్, జూలకంటి బ్రహ్మారెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, కూచిపూడి విజయ కన్నా లక్ష్మీనారాయణను పలకరించి వెళ్ళారు. మహిళలు ఆయనకు హారతినిచ్చి, తిలకం దిద్ది సాగనంపారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెద్దపేట వేసిన సీఎం

విశాలాంధ్ర-తాడేపల్లి: రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకరావు అన్నారు. తాడేపల్లి బై పాస్ రోడ్డు లోని మాదిగ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకరావు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి వైఎస్సార్సీపీ కట్టుబడి ఉందని అన్నారు. 18 ఎమ్మెల్సీ స్థానాల్లో... బీసీలకు 11, ఎస్సీలకు 2 స్థానాలు కేటాయించారని ఎస్టీలకు 1, ఓసీలకు 4 స్థానాలు కేటాయించారని అన్నారు. సామాజిక న్యాయం ఆచరణలో సీఎం జగన్ కొత్త చరిత్ర సృష్టించారని అన్నారు.

అరవింద పాఠశాలలో స్పోర్ట్స్ డే

విశాలాంధ్ర-తాడేపల్లి: అరవింద హైస్కూల్ కుంచనపల్లి పాఠశాల స్పోర్ట్స్ డే గురువారం స్కూల్ ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సీఐడీ ఎడిషనల్ ఎస్పీ ఎం.స్నేహిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్ వాతావరణాన్ని చూస్తుంటే తన చిన్ననాటి రోజులు గుర్తుకొస్తున్నాయన్నారు. వ్యాయామం కూడా చదువులో ఒక భాగమని, క్రీడలు, వ్యాయామంతోనే పిల్లలకి శారీర దృఢత్వంతో పాటు తెలివితేటలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు జిలుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పిల్లలు ఇచ్చిన వివిధ వ్యాయామ ప్రదర్శనలు అందరినీ ఎంతో ఆకట్టు కున్నాయి. స్కూల్లో జరిగిన స్పోర్ట్స్ డే వారోత్సవాల్లో భాగంగా ఉత్తమ ప్రదర్శనకు బహుమతి ప్రధానం జరిగింది. స్కూల్ ప్రిన్సిపల్ ఇంద్రాణి, అకాడమిక్ కోఆర్డినేటర్ పద్మావతి, పాఠశాల సెక్రటరీ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-తెనాలి: మాంటిస్సోరి గాట్ టాలెంట్ 2023 సంవత్సరానికి గాను తెనాలి మాంటిస్సోరి స్కూల్ నందు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ జెమ్స్‌మోర్లీ తెలియజేశారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలను ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో విద్యార్థులు పాల్గొన్నాలని, తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ పోటీలలో బహుమతులుగా రూ.2వేలు, రూ.1500లు, రూ.1000లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా నగదు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వ్యాసరచనలో 150 పదాలకు తగ్గకుండా ఉండాలని పేర్కొన్నారు. వ్యాసరచన పోటీలలో పాల్గొనేవరాఉ 28, ఫిబ్రవరి, 2023 నేషనల్ సైన్స్ డే ఉదయం 10 గం॥ల లోపు స్కూల్ ఆఫీస్‌లో తెలియజేయవలెనని కోరారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-తెనాలి: తెనాలి మారీస్‌పేటలోని ఎన్‌సిఆర్ఎస్ మున్సిపల్ హైస్కూలు నందు గురువారం ఉచిత వైద్యశిబిరం హ్యాపి హాస్పటల్ వారు నిర్వహించారు. డాక్టర్లు పావని ప్రియాంక, యం.డి., ఇఎన్‌టి డా॥అరుణతేజ విద్యార్థులకు వైద్యపరిక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హ్యాపి హాస్పటల్ డాక్టర్ ఉదయ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఏదైనా వ్యాధి లక్షణాలు కనపడగానే వైద్యం చేయించుకోవాలన్నారు. హ్యాపీ హాస్పటల్ తరుపున ఉచిత వైద్య శిబిరాలు కొనసాగిస్తామని, వాటిని విద్యార్థులు సద్వినియోగ పరచుకోవాలని చెప్పారు. తెనాలి రెడ్‌క్రాస్ కార్యదర్శి ముమ్మనేని భానుమతి కూడా వైద్యశిబిరంలో పాల్గొని రెడ్‌క్రాస్ తరుపున అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వాటిలో భాగంగా వైద్యులను కోరగానే వారు వచ్చి వైద్య పరీక్షలు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఉదయభాస్కర్, పి.ఆర్.ఒ.సురేంద్ర, సాంబయ్య, పూజ, వాణి, స్కూల్ హెడ్‌మాస్టర్ బషీర్ అహ్మద్, సిబ్బంది, రెడ్‌క్రాస్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రాక సందర్భంగా ఏర్పాట్లు

విశాలాంధ్ర-తెనాలి: సీఎం జగనన్నవైయస్ జగన్మోహనరెడ్డి ఈ నెల 27వ తేదీన తెనాలి నియోజక వర్గ అగ్రికల్చర్ మార్కెట్‌యార్డులో జరగనున్న రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడి కార్యక్రమమునకు విచ్చేయు సందర్భంగా సభాప్రాంగణాన్ని ఏర్పాట్లను సిఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్, ఎంఎల్‌సి తలశిల రఘురామ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రివర్యులు మేరుగ నాగార్జున, ఎంఎల్‌సి లేళ్ళ అప్పిరెడ్డి, గుంటూరు జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ యం.వేణుగోపాల్‌రెడ్డి, జాయింటు కలెక్టర్ రాజకుమార్లు గురువారం పరిశీలించారు. తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ సంబంధింత అధికారులతో ఏర్పాట్ల, కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఏర్పాట్ల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని వారు చెప్పారు. స్థానిక ఎమ్మేల్యే అన్నాబత్తుని శివకుమార్ పర్యవేక్షణలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. శివకుమార్ మంత్రి మేరుగ నాగార్జునతో ఏర్పాట్ల గురించి చర్చించారు. సభాస్థలి, ముఖ్యమంత్రి రాక రూట్ కార్యక్రమాన్ని వివరించారు. కార్యక్రమంలో అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తాడేపల్లి: నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాల పైన కెఎల్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గురువారం నాడు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇసిఎం, సిఎస్ఐటి, ఇంకుబేషన్ సెంటర్‌లు సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సుకు ఇంక్యుబేషన్ సిఇఒ గోవిల్ అలోక్, ఆచార్య కె.రాఘవరావులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనిధి గ్రూపు ఒక ప్రతినిధి ఆశిష్ మిట్టల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆశిష్ మిట్టల్ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాస నైపుణ్యాల గురించి వివరించారు. నూతన ఆవిష్కరణల విధానాలను విశ్లేషించారు. ఈ విధమైన కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని వక్తలు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చైర్మన్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ.వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రామకృష్ణ, విభాగ అధిపతులు డాక్టర్ పిఎస్.ఒ.అరుణశ్రీ, డాక్టర్ కె.అమరేంద్ర, విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలయజేయునది ఏమనగా ది.25-2-2023 శనివారం మ॥ 3 గం॥లకు మంగళగిరి బ్రాంచి నందు 56.00 గ్రాములు కుదవ పెట్టిన పాతబంగారు నగలు మా మంగళగిరి బ్రాంచ్ ఆఫీస్ నందు వేలం వేయబడుచున్నవి. వేలం వేయబడుచున్న నగలు వినియోగదారుల సమయం దాటిపోయినందున, వారందరికి మా వేలం పాట ప్రకటనలు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపడం జరిగినది. వేలం పాటలో పాల్గొనే వ్యక్తి తమ అడ్రస్ ప్రూఫ్ & ఐ.డి.ప్రూఫ్ వెంటతీసుకుని రావలెను. సెక్యూరిటి డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై నిబంధనల కొరకు దయచేసి మా ఆఫీసు నందు సంప్రదించగలరు.

అరుణా ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 07-547, గుంటూరు రోడ్డు,
మంగళగిరి-522503. గుంటూరు జిల్లా.
సెల్: 88851 22355

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE::GUNTUR
I.P. No. 6 / 2023

Between:-
Galla Janaki Ram, S/o.Srinivasa Rao, R/o.D.No.25-17-314, Lalapuram Road, 6th line, Srinivasaraopet, Guntur. ...Petitioner

And

1)Smt. Bonthu Sailaja, W/o.Prakash Reddy, R/o. D.No.12-19-6/11B, St.Joseph School Backside, Prakash Nagar, Narasaraopet, Palnadu Dt., 2)Jaladi Sada Siva Rao, S/o.Ramarao, R/o.D.No.2-149, Nadendla(Vil&Md), Guntur Dt., 3)S.Naga Subramanyam, S/o.Venkateswarlu, R/o. D.No.25-4-201/14, Kodandaramaiah Hospital, 2nd line, Lalpuram Road, Guntur, 4)Gopugari Sesha Reddy, S/o.Brahma Reddy, R/o.Flat No.402, Lakshmi Nilayam, 4th line, Devapuram, Guntur, 5) Galiveeti Venu Gopal Reddy, S/o.Veera Badhra Reddy, R/o.D.No.5/144-1, Masapet, Rayachoty, Annamayya Dt.,6)Pavuluri Seshagiri Rao,S/o.Venkata Subbaiah,R/o.D.No.3-4,Lingaraopalem(vil), Nadendla(Md),Guntur Dt., 7)Sandepogu Jaya Raju, S/o. Gandhi, R/o.D.No.50-6-410, 6th line, Ramireddy Thota, Guntur, 8)Areti Badarinath,S/o.Venkata Reddy Naidu, R/o. D.No.4-22-35, 1st line, Chaitanyapuri, Koritepadu, Guntur, 9)Bolagani Venkata Siva Rao, S/o.Narayana Rao, R/o.Flat No.301,D.No.3-23-14, Vimaladevi Homes, 4th line, Ravindra Nagar, Pattabhipuram, Guntur, 10)Vasantha Ravi Sankara Reddy, S/o.Chinamal reddy, R/o.D.No. 5/113, Dappepalle(vil), Lakkireddipalle(Md), Annamayya Dt., 11)Potli Viswanadha Reddy, S/o.Onuru Reddy, R/o.D.No.8/5, Nakkalavandlapalli, H/o. Nooliveedu (vil),Galiveedu(Md),YSR Kadapa Dt.,12)Thoti Thamanna,S/o.Babanna, R/o. D.No.1-94, Miniki(Vil), Ramasamudram (Md), Annamayya Dt., 13)Gubala Gangoji, S/o.Pullappa @ Venkatappa,R/o.D.No.1-2, Pedakondamari Post, Kotha Gubalavaripalli(vil), Chowdepalli(Md),Chittoor Dt.,14) Peram Eswaramma, W/o.Narasimha Reddy, R/o.D.No. 10/125,Chavidipalli(vil),H/o.Korlakunta(vil), Galiveedu (Md),Annamayya Dt.,15)The Official Receiver, District Court Complex, Guntur. ....Respondents.

పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.నిదాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపు కొన వలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం ది.20-03-2023కి వాయిదావేసినారు. కావున ఆరోజు ఉ॥గం॥10.30 ని॥లకు పైకోర్టువారి ఎదుట ఆక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలుపు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : 20-03-2023.

B. RAMESH
Advocate for petitioner,Guntur, Cell: 9000840043

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE::GUNTUR
I.P. No. 7 / 2023

Between:-
Atluri Hari Prasad, S/o.Madhusudhan Rao, R/o. D.No. 1-4-104, 1st floor, Gujjanagundla, Guntur. ...Petitioner

And

1)Bonth Prakash Reddy, S/o.Bhusi Reddy, R/o.D.No. 12-19-6/11B, St. Joseph School Backside, Prakash Nagar,Narasaraopet, Palnadu Dt., 2)Kethamreddy Reddamma, W/o.Siva Rami Reddy, R/o.D.No.3-67, Kethamreddy Garipalle(Vil),H/o.Mothukatla(Vil), Sambepalle(Md),Annamayya Dt.,3)Gurram Ranga Rao,S/o.late Sivaji,R/o.D.No.4-15,Ponnekallu(Vil), Tadikonda(Md),Guntur Dt., 4)Bokkasam Pulla Rao, S/o.Babu Rao,R/o.D.No.1-83-49, Sangadigunta, Guntur, 5) Madala Nageswara Rao, S/o.Subba Rao, R/o.D.No.3-87, Kandrika(Vil), H/o.Ponguru(Vil), Marripadu(Vil),SPSR Nellore District, 6)Tanneru Sunil Kumar,S/o.Chenchaiah,R/o.D.No.467,Opp. Guestline Hotel, Bank Employees Colony, Akka rampalli, Tirupati, 7)B.Anand Reddy, S/o.Venkata Ramana Reddy,R/o.D.No.1-13, Swargamvaripalli, Marella(Vil), Kambamvaripalle(Md.), Annamayya Dt., 8)Mannem Seenaiah, S/o.Mastanaiah, R/o.D.No.2-67,Nacharampeta(Vil),Chillakuru(Vil), Tirupati Dt.,9) Bolagani Venkata Siva Rao, S/o.Narayana Rao, R/o. Flat No.301, D.No.3-23-14, Vimaladevi Homes, 4th line, Ravindra Nagar, Pattabhipuram, Guntur, 10) Vasantha Ravi Sankara Reddy, S/o.Chinamal reddy, R/o. D.No.5-113, Dappepalle (Vil), Lakkireddipalle (Md), Annamayya Dt., (11)C.Krishna Reddy, S/o. Basireddy, R/o.D.No.8-85, Reddyvaripalli, Cheemala Cheruvupalli(Vil),Galiveedu Md, YSR Kadapa Dt., 12) Thoti Thamanna, S/o.Babanna, R/o.D.No.1-94, Miniki(Vil),Ramasamudram(Md), Annamayya Dt., 13) Duvvuru Mohan Reddy, S/o.Govinda Reddy, R/o. D.No. 6-70, Muthyalapadu(Vil), Chillakuru (Md), Tirupathi Dt.,14)Peram Eswaramma,W/o. Narasimha Reddy,R/o.D.No.10/125,Chavidipalli(Vil), H/o. Korlakunta(Vil),Galiveedu(Md), Annamayya Dt.,15) The Official Receiver, District Court Complex, Guntur. ...Respondents

పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.నిదాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపు కొన వలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం ది.20-03-2023కి వాయిదావేసినారు. కావున ఆరోజు ఉ॥గం॥10.30 ని॥లకు పైకోర్టువారి ఎదుట ఆక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలుపు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : 20-03-2023.

B. RAMESH
Advocate for petitioner,Guntur, Cell: 9000840043

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE::GUNTUR
I.P. No. 1 / 2023

Between:-
Baruvemukala Joel Sunny, S/o. Anil Kumar, R/o. Ravindra Nagar, Guntur. ....Petitioner

And

1)Mathi Jaya Kishore, S/o.PrasadaRao,R/o. H.No. 3-44, Kolluru(Vil&Md),Tenali,Guntur Dist.,2)Sanka Sunil,S/o.Uma Maheswara Rao,R/o.H.No.5-89/1, Gajulalanka,Tenali,Guntur Dist.,3)Bellamkonda Vasu, S/o.Not known,R/o.H.No.1-114,Peddaparimi, Guntur Dist.,4)Orchu Ravindra, S/o.Not known,R/o. Near Reddy College, Housing Board Colony, Guntur Dist., 5)Vemula Raju, S/o.Notknown,R/o.Near Reddy College, Housing Board Colony,Guntur Dist.,6)N. Trivikram Reddy, S/o.NarasimhaReddy, R/o.Near BalajiApts,Bhavani Nagar Colony, Gadwal, Mahaboobnagar Dist.,Telengana State, 7)P.V. A. Vishnu,S/o.P.V.A.K.Kumar,R/o.Badvel,Badvel Municipality, Kadapa Dist.,8)Mahesh, S/o.Not known, R/o.Karimnagar,Telangana State,9)Tati Naidu, S/o. Not known, R/o.Srikakulam,10)Umamahesh, S/o. Not known,R/o.Uppal, Hyderabad, Telengana State, 11)The Official Receiver, District Court Complex, Nagarampalem, Guntur-522004. ...Respondents

పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.నిదాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపు కొన వలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం ది.17-03-2023కి వాయిదావేసినారు. కావున ఆరోజు ఉ॥గం॥10.30 ని॥లకు పైకోర్టువారి ఎదుట ఆక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలుపు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : 17-03-2023.

K.A.WILSON,
Advocate for petitioner,Guntur, Cell:9440752001

Court Notice
IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S.No:706 / 2021

Between:
State Bank of India, RACPC, Guntur, Rep. by its Manager-Recovery. - Plaintiff
AND
Badduri Phaneendra Reddy & Another - Defendants

To,
D-1:Badduri Phaneendra Reddy, S/o. Pitchi Reddy,
D-2:Badduri Pitchi Reddy, S/o Syda Reddy,
Both are R/o. # 2-14-159/47, 8th line, Syamala Nagar, Near Park, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీకోర్టు వారి ద్వారా నోటీసులు/ సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:27-02-2023న ఉ.గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.
వాయిదా తేది:27-02-2023
(శ్రీ కోర్టు వారి అనుమతితో)

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాదితరపు అడ్వకేట్,
రవీంద్రనగర్, గుంటూరు.,
సెల్: 9849084816

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE::GUNTUR
I.P. No. 5 / 2023

Between:-
Yatirajula Sai Prasad, S/o.Sriramulu,R/o.Door No:21-127, Opp.Gismat Restaurant, Besides Priya Gardens, Amaravathi Road, Guntur ...Petitioner

And

1)Jonnala Ravindra Reddy, S/o.Yogi Reddy, 2)Jonnala Sulochana, W/o.Ravindra Reddy,Both are R/o.Door No.8-49A, Brahmanapalli, Piduguralla(Md),Palnadu Dist., 3) Kattamuri Rama Krishna, S/o.Nage Swara Rao, R/o.Door No:6-109, Brahmanapalli, Piduguralla(Md), Palnadu Dist. 4)Kattamuri Ranganadh, S/o.Nageswara Rao, R/o.Door No:6-109, Brahmanapalli, Piduguralla(Md),Palnadu Dist., 5)Chonlem China Venkata Rao, S/o.Venkateswarlu, R/o. Door No:9-63,Dachepalli(Vil&Md),Palnadu Dist., 6)Kothamasu Srirama Murthy,S/o.Venkate Swarlu, R/o. Macharla(Town&Md),Palnadu Dist., 7)Adigoppala Koteswara Rao,S/o.Ramaiah,R/o.Door No:15-1-552, Gowry Sankar Finance,1st lane ,Nehru Nagar, Macharla (Town&Md),Palnadu Dist.,8)Kakarla Anjaneyulu, S/o. Venkateswarlu,R/o.Door No:3-135, Piduguralla (Vil&Md), Palnadu Dist.,9)Shaik Syed Masthan, S/o.Not Known. R/o.Veeramma Colony,Piduguralla(Vil&Md),Palnadu Dist.,10)Malavath Vali Naik,S/o.Peeru Naik,R/o.Door No: 8-128, Brahmana Palli(Vil), Piduguralla(Md), Palnadu Dist., 11)Dosakayala Koteswara Rao,S/o.Saidulu,R/o. Door No:2-87,Kamepalli(Vil), Piduguralla(Md), Palnadu (Dt), 12)Kopuri sudheer Kumar, S/o. Mariyadasu, R/o. Door No: 208, Chennayapalem, Piduguralla(Md), Palnadu Dist., 13)Annem Emmaneyulu,S/o.Lakshmi Narayana, R/o. Door No:8-70, Brahmanapalli(Vil), Piduguralla(Md), Palnadu Dist.,14)Pusala Ramanaiah, S/o.Lakshmi Nara yana, R/o.Door No:7-52/A,Near Chirch,Brahmanapalli (Vil),Piduguralla (Md),Palnadu Dist.,15)The Official Receiver, Dist. Court Complex,Guntur. ....Respondents

పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.నిదాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపు కొన వలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం ది.20-03-2023కి వాయిదావేసినారు. కావున ఆరోజు ఉ॥గం॥10.30 ని॥లకు పైకోర్టువారి ఎదుట ఆక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలుపు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : 20-03-2023.

DASARI SELVA RAJU,
Advocates for petitioner,Guntur, Cell: 98664 32809

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

భవిష్యత్తు తరాలను కాపాడుకుందాం

విశాలాంధ్ర-కారంపూడి: పిల్లల హక్కులను కాపాడుతు వారి భవిష్యత్తుకు అందరం సహకరిస్తు భవిష్యత్తు తరాలను కాపాడుకోవాలని చైల్డ్‌రైట్స్ కమీషన్ సభ్యురాలు పద్మావతి పేర్కొన్నారు. స్దానిక కెజిబివి పాఠశాల సమస్యలపై వచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె గురవారం పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె తహశీల్దార్ కార్యాలయం నందు రెవిన్యూ, పోలీసు, అంగన్‌వాడి, ఆరోగ్య, సచివాలయ, విద్య శాఖల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహశీల్దార్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు కొన్ని కెజిబివి పాఠశాలలో విద్యార్థినులతో నీళ్లు మోయించడం, బాత్రూంలు కడిగించడం వంటి సమసలు తమ దృష్టికి వస్తున్నాయన్నారు. కెజిబివి పాఠశాల ఎదురుగా మోడల్‌పాఠశాల ఉండడం వలన కొన్ని సమస్యలు ఎదురవుతాయని విద్యార్దుల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. కెజిబివి పాఠశాల ప్రహరీ గోడ ఎత్తు తక్కువగా ఉందని, దాతల సహకారంతో ఎత్తు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. సెల్‌ఫోన్ ప్రభావం విద్యార్దులపై ఎక్కువగా ఉందని విద్యార్దుల తల్లిదండ్రులకు సెల్‌ఫోన్ వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల వద్ద పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసుశాఖకు ఆమె సూచించారు. విద్య దశలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలన్నారు. బాల్య కార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ యివ్వాలన్నారు. అన్ని గ్రామాలలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీల ద్వారా గ్రామాలలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్ద, చిన్నారుల పట్ల చిత్రహింసలు నిషేధం వంటి అంశాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ వాడక నిషేధ కమిటి ఏర్పాటు చేసి విద్యార్దులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పోక్సో చట్టం 2012 పై గ్రామ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాలను అరికట్టడంలో మన రాష్టం 6 వ స్దానంలో ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార పంపిణీలో రెండో స్దానంలో ఉందన్నారు. అంగన్‌వాడీకేంద్రాలలో కొన్ని లోపాలను గుర్తించినట్లు ఆమె తెలిపారు. చిన్నారులు అపరిశుభ్ర వాతావరణంలో ఉన్నారని, చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించవలసిన బాధ్యత టీచర్లదేనన్నారు. విద్యార్దులు ఖచ్చితంగా పాఠశాలకు హాజరవ్వాలని, దీర్ఘకాల గైర్హజరు అవుతున్న విద్యార్దులను గుర్తించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు స్టాంపు లేని గ్రుడ్లు వస్తున్నాయని అటువంటి వాటిని తిరస్కరించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో బాత్రూంలు లేకపోవడాన్ని గుర్తించామని, వాటి ఏర్పాటుకు కృషి చేయాలని వారు సూచించారు. ఇనుపరాజుపల్లె గ్రామంలో బాలకార్మికుడు ఉన్నట్లు సభ దృష్టి తీసుకురాగా వారి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ యివ్వాలని ఆమె సిఐ దార్ల జయకుమార్‌కు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జిసిడివో రేవతి, ఎంఈవో నాగయ్య పాల్గొన్నారు.

వైసీపీ యువజన విభాగం 'పల్నాడు' అధ్యక్షుడిగా పడాల

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లకు చెందిన పీజేబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ పడాల శివారెడ్డి వైసీపీ యువజన విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు తాడేపల్లిలో గల వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి తనకు నియామక ఉత్తర్వులు వచ్చినట్లు పడాల శివారెడ్డి గురువారం తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ తనపై నమ్మకం ఉంచి వైసీపీ యువజన విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు జగన్‌కు రుణపడి ఉంటానని అన్నారు. పల్నాడు జిల్లాలో విస్తృతంగా పర్యటించి వైసీపీ బలోపేతానికి, ఎక్కువ మంది యువకులు వైసీపీలో చేరేందుకు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి, పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనీ, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు, రాజకీయ గురువు చపారపు గోపాలరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో పలువురు వైసీపీ నాయకులు శివారెడ్డికి అభినందనలు తెలిపారు.

పశువైద్యశాలను పాడిరైతులు ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర-ఈపూరు: సంచార పశు వైద్యశాల వాహనాల ద్వారా అందించే సేవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈపూరు సహాయ సంచాలకులు డాక్టర్ పి.శ్రీనివాస మూర్తి అన్నారు. మండలంలోని చిట్టాపురంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశువిజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పి.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మూగజీవాల ఆరోగ్య పరిరక్షణ కోసం 108 అంబులెన్స్ తరహాలో ప్రభుత్వం తీసుకొచ్చిన సంచార పశువైద్యశాలలలో మరింత మంది పాడి రైతులకు సేవలు అందనున్నాయని, నిర్ధారణ పరీక్షల ఆవశ్యకతను తెలియజేస్తూ వాటిని సద్వినియోగ పరచుకోవాల్సినదిగా కోరారు. గ్రామ పంచాయతీలోని పాడి రైతులు పశుసంవర్ధక శాఖ సేవలను వినియోగించుకోవలసినదిగా కోరారు. ముప్పాళ్ళ పశువైద్యాధికారిణి డాక్టర్ ఎం.సునీత, పశుగణ సహాయకులు లింగా సాంబశివరావు, పశుపోషకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రూ.50వేల సరుకు చోరీ

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక ముళ్ళమూరు బస్టాండ్ సెంటర్లో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు సరుకుల కొట్టులో ప్రవేశించి రూ.50 వేల విలువైన సరుకులను దొంగలించారు. కిరాణా మర్చంట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అచ్యుత మూర్తయ్యకు చెందిన సరుకుల దుకాణంలో దొంగల ప్రవేశించి పైకప్పు రేకులను తొలగించి కొట్లో ఉన్న సరుకులను ఎత్తుకుపోయారు గురువారం ఉదయం ఎప్పుడు మాదిరిగానే దుకాణం తీసేందుకు మూర్తియ్య వచ్చి తాళం తీసి చూడగా పైకప్పు తొలగించి ఉంది అలాగే రూ.50వేల విలువైన సరుకులు దొంగలు ఎత్తుకుపోయినట్లు మూర్తయ్య గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాల్లో మినీవాటర్ ప్లాంట్ల ఏర్పాటు

విశాలాంధ్ర-శావల్యాపురం: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని తక్కువ ధరలకు అందించడమే లక్ష్యంగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు గ్రామాల్లో మినీ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు సర్పంచ్ పోపూరి జ్యోతి చిన్నా అన్నారు. మండలంలోని పొట్లూరు గ్రామంలో గురువారం గ్రామసభను నిర్వహించి వాటర్ ప్లాంట్ నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. బాలవికాస సేవా సంస్థ జూనియర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కటకం అబ్బులు మాట్లాడుతూ సీఎస్ఐ ప్రాజెక్ట్ ద్వారా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు బాలవికాస స్వచ్ఛంద సంస్థ సహకారంతో వినుకొండ నియోజకవర్గంలో 23 మినీవాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారని, వినుకొండ-4, శావల్యాపురం-5, ఈపూరు-4, నూజండ్ల, బొల్లాపల్లి-5 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శావల్యాపురం మండలంలో కనమర్లపూడి, మతుకుమల్లి, ముండ్రువారిపాలెం, పోట్లూరు, వేల్పూరు గ్రామాలలో మినీవాటర్ ప్లాంట్లను ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన గ్రామాలలో త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి కోమటినేని అశోక్ చౌధరి, బాలవికాస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ నందిగామ రాజు తదితరులు పాల్గొన్నారు.

పొన్నెకల్లులో వెంకన్న వార్షికోత్సవం

విశాలాంధ్ర-తాడికొండ: మండల పరిధిలోని పొన్నెకల్లు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ద్వాదశ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. స్వామి వారి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. మొక్కులు తీర్చుకున్నారు. సుప్రభాత సేవ, నిత్యర్చనము, నివేదన హారతి, తీర్థ గోష్టి, అన్నదానం జరిగింది. గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

'చలో విజయవాడ' జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలోని మాచవరం గ్రామంలో గురువారం సీపీఐ ఆధ్వర్యంలో వచ్చే నెల 2న విజయవాడలో జరిగే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలని, పట్టణాలలో నిర్మించిన టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు ఇవ్వాలంటూ వచ్చే నెల 2న విజయవాడలో మహాధర్నా కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఇసుక, ఇనుము, సిమెంట్ రేట్లు విపరీతంగా పెరగటం వలన ప్రభుత్వం గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇచ్చే రూ.1.8 లక్షల నగదు చాలక అప్పులపాలవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇనుము, ఇసుక, సిమెంట్‌లను లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేయాలని అన్నారు. లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలని, టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడలో జరిగే మహాధర్నా కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు చిట్యాల శ్రీనివాసరెడ్డి, అచ్యుత్ రెడ్డి, గోపీ, బాలాజీ, చిన్న గోపీ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 5, 6 తేదీల్లో రాష్ట్రమహాసభలు

విశాలాంధ్ర-యడ్లపాడు: రానున్న మార్చి 5, 6 తేదీలలో నెల్లూరులోని వెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మహాసభలను నిర్వహించనున్నట్లు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని లింగారవుపాలెం జిల్లాపరిషత్ పాఠశాలలో దీనికి సంబంధించిన గోడపత్రికలన గురువారం విడుదల చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరరాజు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు.

సామాజిక న్యాయం నినాదం కాదు... విధానం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సామాజిక న్యాయం నినాదం కాదని యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆచరిస్తున్న విధానమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. గురువారం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన శాసనమండలి సభ్యులు 18 మంది జాబితాలో 11 మంది బీసీలు, ఇద్దరు ఎస్సీలు, ఒకరు ఎస్టీ, ఓసీ, సామాజిక వర్గానికి చెందిన నలుగురికి పదవులు కేటాయించారని వివరించారు. వీటిలో అగ్రభాగం బడుగు, బలహీన వర్గాల వారికే కేటాయించటం దేశ చరిత్రలోనే ఇది ఒక సువర్ణ అధ్యాయమన్నారు. 75 ఏళ్ల స్వాతంత్రంలో రాజ్యాధికారానికి దూరంగా ఉన్న వర్గాలకు అధికారానికి చేరువ చేసిన ఘనత వైసీపీదేనన్నారు. జగన్ స్ఫూర్తితో నియోజకవర్గంలోనూ రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్ని వర్గాలను కలుపుకుపోతున్నారని గుర్తుచేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి గతంలో ఎన్నడూ లేని విధంగా దళిత సామాజిక వర్గానికి కేటాయించి నియామక పదవుల్లో వారిని ప్రోత్సహిస్తుండటం అభినందనీయమని కొనియాడారు. ఈ నెల 26వ తేదీన సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరగనుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, పార్టీ నాయకులు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. అనంతరం పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులుగా ఎంపికైన పట్టణ కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్‌ను సత్కరించారు. కార్యక్రమంలో చల్లంచర్ల సాంబశివరావు, రాయపాటి పురుషోత్తమరావు, భవనం రాఘవరెడ్డి, ఏపూరి శీను, కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి, సంకటి నాగేశ్వరమ్మ, ఎంజేఆర్ లింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, పెండెం బాబురావు, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సిరిగిరి గోపాలరావు, నక్క శ్రీను, సహారా మౌలాలి, అవ్వారు శీను, జూపల్లి పాల్, చిల్కా జైపాల్, వల్లెం నరసింహారావు, యనమాల సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా... కూలీలకు గాయాలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చిలకలూరిపేట మండలం కావూరు సమీపంలో మహిళా కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా పడింది. 108 సిబ్బంది తెలిపిన వివరాలు ఉన్నాయి. చిలకలూరిపేట పట్టణంలోని సుగాలికాలనీకి చెందిన 18 మంది మహిళలు నాదెండ్ల మండలం కనపర్రుకు వ్యవసాయ కూలీపనులకు వెళ్లి, ఆటోలో తిరుగు ప్రయాణమయ్యారు. ఆటో కావూరు సమీపంలోకి రాగానే కుక్క అడ్డం రావటంతో దాన్ని తప్పించే క్రమంలో ఆటో బోల్తా పడింది. ఇదే క్రమంలో ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహకాన్ని కూడా ఢీకొట్టడంతో మల్లిఖార్జునరావు అనే వ్యక్తి గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో ఆటో ప్రయణిస్తున్న 10 మంది కూలీలకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు 108 సిబ్బంది వెంటనే స్పందించారు. గాయాలైన నలుగురిని చిలకలూరిపేట, ఆరుగురిని నరసరావుపేట ప్రభుత్వాసుపత్రులకు తరలించారు.

విజయవాడ ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్: జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని టిడ్కో గృహాలను తక్షణమే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి రెండో తేదీన విజయవాడలోని ధర్నా చౌక వద్ద సీపీఐ నిర్వహించతలపెట్టిన ధర్నాలో లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు గురువారం 75 తాళ్లూరు సీపీఐ కార్యాలయం వద్ద ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీలో ఇల్లు నిర్మాణం వేగవంతంగా జరుగుతున్నాయని గొప్పగా ప్రకట నలు చేస్తున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని అన్నారు. సీపీఐ రాష్ట్ర జిల్లా పిలుపుమేరకు విజయవాడలోని ధర్నా చౌక వద్ద నిర్వహించనున్న ధర్నాను పెదకూరపాడు నియోజకవర్గంలోని లబ్ధిదారులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

జీసిల్ పరిశ్రమ తనిఖీ

విశాలాంధ్ర-మేడికొండూరు: మండలంలోని డోకిపర్రు గ్రామ పరిధిలోని జీసిల్ కంపెనీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎంవీ శివకుమార్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత ప్రమాదకరంగా ఉన్న 80 ఫ్యాక్టరీలలో కలెక్టర్ స్థాయి అధికారులు ఎమర్జెన్సీ ప్లాన్ కింద సందర్శించడం జరిగిందని తెలియజేశారు. సెకండ్ గ్రేడ్ కర్మాగారాల్లో భాగంగా తాము జీసిల్ కర్మాగారాన్ని సందర్శించినట్లు తెలియజేశారు. పరిశ్రమలో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాలను ఎలా నివారించాలి అనే విషయంపై జీసిల్ కంపెనీలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడికొండూరు తహశీల్దార్ కరుణ కుమార్, పోలీస్ అధికారులు, డిస్టిక్ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ పార్థసారథి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, మేడికొండూరు ప్రాథమిక వైద్యాధికారి అనిరుద్, జీసిల్ కంపెనీ సెక్రటరీ(డీజీఎం ఫైనాన్స్) కోటా రఘురాం, కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హత్యలు చేయటం వెన్నతో పెట్టిన విద్య

విశాలాంధ్ర-నరసరావుపేట: వైసీపీ నాయకులు ఓటమి భయంతో హత్యలు చేయించడం, వ్యక్తిగత కారణాలతోనే హత్యలు జరిగాయని పోలీసులతో స్టేట్మెంట్లు ఇప్పించడం, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి టీడీపీ నాయకులు హత్య చేశారని చెప్పడం సిగ్గుచేటుని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై ధ్వజమెత్తారు. రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షుడు వెన్నా బాలకోటి రెడ్డి హత్యకు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ఎలాంటి సంబంధం లేకపోతే నిందితుడు వెంకటేశ్వర్ రెడ్డికి ఎందుకు ఆశ్రయం కల్పించారో చెప్పాలని ప్రశ్నించారు. అచ్చెన్నాయుడు గురించి మాట్లాడే స్థాయి గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి లేదు అన్నారు.

భూ హక్కు భూ రక్ష పథకంపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: పల్నాడు జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకంపై జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి రెవిన్యూ రికార్డ్స్ ల్యాండ్ సర్వే అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా రెవెన్యూ డివిజన్ 28 మండలాలకు గాను ఎన్ని గ్రామాలలో భూ రక్ష పథకాల రీ సర్వే పనులు జరుగుతున్నాయి, ఎంత మేర రీ సర్వే కార్యక్రమం పూర్తి చేశారని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రీ సర్వే లో డ్రాఫ్ట్ ల్యాండ్ రికార్డ్స్, సర్వే స్టోన్ ప్లాంటేషన్, ప్రభుత్వ, ప్రైవేటు భూముల గుర్తింపు, భూ హక్కు పత్రాల పంపిణి అంశాలకు సంబంధించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనుల్లో వెనుకబడిన మండలాలను ప్రస్తావించి వేగంగా పనులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రీ సర్వే జరుగుతున్న మండలాల్లో రైతులనుంచి వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ఇప్పటివరకు 75 శాతం దూసర పనులు పూర్తి చేశారని, మిగతా 25శాతం పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-శావల్యాపురం: పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అన్నారు. మండలంలోని వేల్పూరు గ్రామంలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్ళి మూడున్నరేళ్ళ పాలనలో ప్రభుత్వం అందించిన పథకాల గురించి లబ్ధిదారులకు వివరించారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రతిపక్ష నాయకుడిగా విఫలమయ్యాడని, తాను అభివృద్ధి చేయకపోగా మేము చేస్తున్న అభివృద్ధి పనులను కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకుంటున్నారని అన్నారు. సర్పంచ్ రంతు శ్రీనివాసరావు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, ఎంపీటీసీ లింగా శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మారాసు రామయ్య, చుండూరి వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు తుమాటి కబ్బారావు, స్వర్ణాల వెంకట్రావు, ముండ్రు సాంబయ్య, ముండ్రు రాఘవరావు, బోయపాటి పుల్లయ్య, నాగులపాటి శ్రీనివాసరావు, సాదినేని చిన వెంకయ్య, కంచుమాటి శేషగిరి, పారా వీరాంజనేయులు, మాదాల నాగేశ్వరరావు, సాదినేని చంటి, ముండ్లమూరి అవినాష్, కర్ణా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఫార్మశీ కళాశాలలో 'స్పోర్ట్స్ మీట్'

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం: స్థానిక అమరావతిరోడ్డులో ఉన్న హిందూ ఫార్మశీ కళాశాలలో ఈ నెల 24, 25 తేదీలలో 'స్పార్ధా 4వ హెచ్‌సీఓపీ స్పోర్ట్స్ మీట్'-2К23 జరుగుతుందని ఆ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణంలు తెలిపారు. ఈ మేరకు గురువారం కళాశాలలోని సెమినార్ హాలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్పోర్ట్స్ మీట్‌కు సంబందించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జూపూడి రంగరాజు మాట్లాడుతూ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవానికి డీన్ అండ్ చైర్మన్ ఆఫ్ బీఓఎస్, ఏఎన్‌యూ ప్రొఫెసర్ పి.జాన్సన్, అలాగే ఏఎన్‌యూ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌లు చీఫ్ గెస్టులుగా రానున్నట్లు చెప్పారు. అదేవిధంగా 25వ తేదీన కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి భారతీ పవర్ హాజరై పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు రెండు రోజులు పాటు జరిగే స్పోర్ట్స్ మీట్‌లో కబడ్డీ, క్యారమ్స్, చెస్, షాట్‌పుట్, వాలీబాల్, త్రోబాల్ తదితర అనేక రకాల స్పోర్ట్స్ జరుగుతాయని వెల్లడించారు. సుమారు 350 నుంచి 400మంది విద్యార్థినీ, విద్యార్థులు రానున్నట్లు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ సీతాదేవి, ఫిజికల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ సీహెచ్ అజిత్‌బాబు పాల్గొన్నారు.

పెట్రో ఉత్పత్తులపై కేంద్రమంత్రి వ్యాఖ్య హాస్యాస్పదం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: రాష్ట్రాలు ఒప్పుకుంటే చమురును జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, ఇటువంటి మాటలు ఆమె నుంచి వినడం మొదటిసారి కాదని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వక్తలు విమర్శించారు. స్థానిక అవగాహన కార్యాలయంలో 'పెట్రోల్-డీజిల్-జీఎస్టీ పరిధి'అనే అంశంపై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యావేత్త, విశ్లేషకులు ఆర్‌వీ సింగరయ్య మాట్లాడుతూ వివిధ రకాల పన్నులు, సుంకాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా సాగిస్తున్న దోపిడీ వల్ల అత్యధిక దేశాలతో పోలిస్తే పెట్రోలు-డీజిల్ ధరలు మనదేశంలోనే ఎక్కువ అని ఆవేదన వ్యక్తంచేశారు. 28 శాతం గరిష్ట శ్లాబ్ లోకి చమురును తెచ్చినా సామాన్యుడికి చేకూరే ఉపశమనం అంతా ఇంతా కాదన్నారు. ఈ చర్చలో అనంత రామయ్య, ఆర్. వెంకటరత్నం, ఎల్.మురళీకృష్ణ, కె.రవిబాబు తదితరులు ఉన్నారు.

కుక్కల దాడిలో గాయపడిన మహిళ

విశాలాంధ్ర-తాడేపల్లి: పెనుమాకలో పసిపిల్లోడు మీద కుక్కల దాడి మరవక ముందే ఉండవల్లి సెంటర్లో ఓ మహిళపై కుక్కలు దాడి చేయడంతో చేతికి గాయాలయ్యాయి. కుక్కలు మనుషుల్ని కరవటమే కాకుండా కోళ్లను, మేకలను కూడా తింటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తపరిచారు. సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలో పునరావృతం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

రైతాంగ సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి తోట

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రైతాంగ సమస్యల పట్ల అవగాహన కలిగిన తోట రాజేంద్రప్రసాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులు కావడం అభినందనీయమని ప్రజా సంఘాల నాయకులు కొనియాడారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇటీవల ఏఎంసీ చైర్మన్‌గా నియమితులైన తోట రాజేంద్రప్రసాద్‌ను మిత్రా సర్వీస్ సొసైటీ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, గిరిజన సంఘాల ఐక్యవేదిక సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక వర్గాల వారిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు కల్పించటంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని చూపిస్తున్న చొరవ ప్రశంసనీయమైనదని చెప్పారు. అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కార దిశగా ఆలోచన చేసే కుటుంబం నుంచి వచ్చిన తోట రాజేంద్రప్రసాద్‌కు సముచిత స్థానం దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. కొండ్రముట్ల నాగేశ్వరరావు, మాదాసు పృధ్వీసాయి, బి.శ్రీను నాయక్, కుంభా నాగేశ్వరరావు, గుంజి బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-రెంటచింతల: అగ్ని ప్రమాదాల పట్ల పరాశక్తి యాజ మాన్యం, ఉద్యోగులు, కార్మికులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహశీల్దార్ పుల్లారావు కోరారు. గురువారం పరాశక్తి సిమెంటు పరిశ్రమ ప్రాంగణంలో జరిగిన రాష్ట్రస్థాయి అగ్ని ప్రమాదాలు 2023 మాక్ డ్రిల్ క్యాచింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పరిశ్రమ మేనేజరు ఎంఎస్ఎన్ రాజు మాట్లాడుతూ పరిశ్రమ డిప్యూటీ ఛీఫ్ ఇన్స్పెక్టర్ ఎంవి శివకుమార్రెడ్డి ఆదేశాల ప్రకారం అగ్ని ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామనీ, ఇప్పటి వరకు జీరో ప్రమాదాలతో ఫ్యాక్టరీ కొనసాగుతుందన్నారు. ఎస్సై సమీర్ భాషా, పిహెచ్సీ వైద్యులు కృష్ణారెడ్డి, లక్ష్మయ్య, దేగల సునీత పలువురు అధికారులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

మృత్యుంజయ హోమం నిలుపుదల స్వాగతిస్తున్నాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అధికారులు ఇటీవల తలపెట్టిన మృత్యుంజయ హోమాన్ని నిలుపుదల చేయడం పట్ల జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. అశాస్త్రీయ భావజాలాన్ని, మూఢ నమ్మకాలను పెంచి పోషిస్తూ రాజ్యాంగ మౌళిక లక్ష్యాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న ఎస్‌కెడీ యూనివర్సిటీ అధికారులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృత్యుంజయ హోమాన్ని విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించ తలపెట్టడాన్ని అన్ని విద్యార్థి సంఘాలు నిరసన తెలపడం పట్ల విద్యార్థి సంఘ నేతలను అభినందిస్తున్నామన్నారు. విద్యార్థులకు శాస్త్రీయ భావజాలాన్ని అందించవలసిన విద్యాసంస్థలు, మూఢ నమ్మకాల వ్యాప్తి కేంద్రాలుగా మారరాదని, వివిధ విశ్వవిద్యాలయాలు రాజకీయ కార్యకలాపాలకు కొందరు అధికారులు కేంద్రాలుగా మారుస్తున్నారని దుయ్యబట్టారు. ఇలాంటి అక్రమ చర్యలకు స్వస్తిపలకాలని ఆయన కోరారు.

శ్రమజీవులకు చేదోడుగా 'స్వయంశక్తి'

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరికి చెందిన చేతివృత్తిదారులకు చేదోడుగా ఉండేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నారా లోకేశ్ 'స్వయంశక్తి' పేరిట కొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. మంగళగిరి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన 12 రకాలకుపైగా సంక్షేమ కార్యక్రమాలకు ఏమాత్రం ఇబ్బందుల్లేకుండా ముందుకు తీసుకువెళుతున్నారు. తాజాగా మంగళగిరి నియోజకవర్గంలో చేతివృత్తిదారులను ఆదుకునేందుకు 'స్వయంశక్తి' పేరిట మరో పథకాన్ని ప్రవేశపెట్టారు. మంగళగిరిలోని ఇస్లాంపేట 13వ వార్డుకు చెందిన షేక్ సుభాని, సయ్యద్ ఫిరోజ్ స్థానిక ఆటోనగర్లో వెల్డింగ్ పనుల్లో భాగంగా గేట్లు, షెడ్ల నిర్మాణం తదితర ఫ్యాబ్రికేషన్ వర్కులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే వారికి ఆర్థిక వెసులుబాటు లేకపోవడంతో సొంతగా వెల్డింగ్ మిషన్ కొనుక్కోలేక ఇబ్బందిపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో నారా లోకేష్ నియోజకవర్గంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆర్థికాభ్యున్నతికి, వారి సంక్షేమానికి వివిధ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా నిర్వహిస్తూ.. ఆయా వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఇదే విషయం తెలుసుకున్న శ్రమజీవులు షేక్ సుభాని, సయ్యద్ ఫిరోజ్‌లు తమకు వెల్డింగ్ మిషన్లను అందజేస్తే.. తమ జీవనోపాధి మెరుగుపడుతుందని తెలియజేస్తూ లోకేష్‌కు అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన లోకేష్.. స్థానిక తెలుగుదేశం నాయకులకు తగు సూచనలు చేశారు. ఈ మేరకు గురువారం ఉదయం ఎమ్మెస్ఎస్ భవన్‌లో ఇద్దరు లబ్ధిదారులకు లోకేష్ సహకారంతో టీడీపీ నేతలు వెల్డింగ్ మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, గుంటూరు పార్లమెంట్ టీడీపీ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

13 మిస్సింగ్ మొబైల్స్ ట్రేస్

విశాలాంధ్ర-బాపట్ల: మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న భాదితులు మీరు ఉన్నచోటు నుండే 8978777833 వాట్సాప్ నెంబర్‌కు ఫిర్యాదు చేసుకోవచ్చునని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశహాల్‌లో గురువారం బాపట్ల పట్టణ పోలీసు అధికారులు ఐటీ కోర్ సిబ్బంది సహకారంతో ట్రేస్ చేసిన 13 మొబైల్ ఫోన్‌లను బాధితులకు ఎస్పీ అందజేశారు. వాట్సాప్ సర్వీస్ నెంబర్‌కు అందిన ఫిర్యాదుల్లో ఐటి కోర్ సిబ్బంది సహకారంతో బాపట్ల పట్టణ సీఐ పి. కృష్ణయ్య 13 మొబైల్ ఫోన్‌లను ట్రేస్ చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ ప్రయాణ సమయంలో, రద్దీగా ఉండే ప్రదేశాల్లో, బస్టాండ్, రైల్వేస్టేషన్‌లో, తిరు నాళ్లు సినిమా హాల్ వద్ద మొబైల్ ఫోన్లను విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచు కోవాలన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టు కోవడం వల్ల కేవలం ఆస్తి నష్టమే కాకుండా దానిలో ఉన్న విలువైన సమా చారం కూడా పోయే ప్రమాదం ఉంద న్నారు. కొన్ని సందర్భాల్లో సైబర్ నేరాలు జరిగే అవకాశం కూడా ఉంటుం దని ప్రజలందరూ విజ్ఞులై జాగ్రత్తగా ఉండాలన్నారు. అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల పట్టణ సీఐ కృష్ణయ్య, పట్టణ ఎస్సై రఫీ ఉన్నారు.

గంజాయి కట్టడిలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

విశాలాంధ్ర-బాపట్ల: జిల్లాలో గంజాయి రవాణా క్రయ విక్రయాలు అరికట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్‌జిందాల్ హెచ్చరించారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో జిల్లా నేర సమీక్షా సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి కట్టడి చేయడానికి పోలీస్ అధికారులు నిఘా వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు. గతంలో గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన ముద్దాయిలు ప్రస్తుత జీవన విధానంపై నిఘా ఉంచాలన్నారు. గంజాయి విక్రయించే వారు ఎక్కువగా విద్యార్థులు, యువతనే లక్ష్యంగా చేసుకొని గంజాయిని విక్రయిస్తున్నారన్నారు. యువత గంజాయి, మత్తు పదార్థాలు సేవించి వారి విలువైన భవిషత్తు కోల్పోతున్నారన్నారు. జిల్లా పోలీస్ అధికారులు గంజాయిని కట్టడి చెయ్యడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలలో, కళాశాలలో విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. దిశ కాల్స్, 112, 100 అత్యవసర కాల్స్‌కు తక్షణం స్పందించి వెనువెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు. కాల్ వచ్చిన సమయం, అధికారి ఘటన స్థలానికి చేరుకున్న సమయాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. అత్యవసర కాల్స్ పట్ల అలసత్వం వహించే వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోక్సో కేసులలో విచారణ వేగవంతం చేయాలని 60 రోజులలోపు విచారణ పూర్తి చేసి సంబంధిత కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. కోర్టులో ట్రైల్ సక్రమంగా జరిగే విధంగా సంబంధిత డిఎస్పీ, సిఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలు స్వయంగా పర్యవేక్షించుకోవాలన్నారు. నిందితుడికి కోర్టులో శిక్ష విధించినప్పుడే మనం బాధితులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలి బీట్ (గస్తీ) వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన కూడళ్లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నేరాలను కట్టడి చేయడానికి, నేరాలను చేదించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రోడ్డు ప్రమాదాలు కట్టడి చేయడానికి జిల్లాలో తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాన్ని ఇస్తున్నాయన్నారు. గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశాలలో, రోడ్డు ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో వాహనాల వేగం తగ్గించడానికి ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్స్, డ్రమ్స్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. డ్రమ్స్ రాత్రిపూట స్పష్టంగా కనిపించే విధంగా పెయింట్స్, రేడియం స్టిక్కర్స్ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. నేర సమీక్ష సమావేశం ముగిసిన అనంతరం జిల్లాలో నేర ఛేదనలో, లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది పోలీస్ అధికారులు సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డిసిఆర్బి డిఎస్పి జి.లక్ష్మయ్య , బాపట్ల, రేపల్లె డీఎస్పీలు ఏ. శ్రీనివాసరావు, టి.మురళీకృష్ణ, ఎస్సీ - ఎస్టీ సెల్ డిఎస్పి ఏ.వి రమణ, స్పెషల్ బ్రాంచ్ సీఐ ఎ. శ్రీనివాస్ , డిసిఆర్బి సీఐ పి.బాలమురళీకృష్ణ, సీసీఎస్ సీఐ ఎం.మురళి కృష్ణ తదితరులున్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

రేపు ప్రత్యేక అవసరాల విద్యార్థులకు మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర-అద్దంకి: అద్దంకి భవిత కేంద్రంలో సమగ్రశిక్ష బాపట్ల వారి ఆధ్వర్యంలో ఈనెల 25న అద్దంకి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ప్రత్యేక అవసరాలుగల విద్యార్థినీ,విద్యార్థులకు మెడికల్ అస్సెస్మెంట్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి పివి,రాఘవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.క్యాంపులో ప్రత్యేక వైద్యులచే విద్యార్థులకు వైకల్యం నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వినికిడిలోపం ఉన్న విద్యార్థులకు వినికిడి యంత్రాలు,శారీకర వైకల్యం ఉన్నవారికి వీల్‌చైర్స్, ట్రైసైకిల్స్, బుద్ధిమాంద్యత ఉన్నవారికి యంఆర్ కిట్స్, దృష్టి లోపం ఉన్నవారికి బ్రెయిలీ కిట్స్ మొదలగు ఉపకరణాలు ఉచితంగా అందజేస్తామని, క్యాంపునకు వచ్చే విద్యార్థులు సదరం ద్వారా తీసుకున్న వైకల్యం ధృవీకరణ పత్రాలు, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు, రెండు ఫొటోలు వెంట తీసుకురావాలని ఎంఈవో కోరారు.

నిశ్చితార్థ వేడుకకు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అద్దంకి: అద్దంకి పట్టణ టీడీపీ నాయకులు, క్లస్టర్-8 ఇన్‌చార్జి కుందారపు రామారావు కుమార్తె నిశ్చి తార్థ వేడుక గురువారం అద్దంకిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై కాబోయే వధూవరులు కృష్ణతేజ, రమ్యలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

లింగిశెట్టి దశదిన కర్మకు ఏలూరి, ఆమంచి

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరుకు చెందిన వ్యవసాయ మార్కెట్ కమటీ మాజీ చైర్మన్ లింగిశెట్టి సుబ్బారావు ఇటీవల మృతిచెందారు ఈ నేపథ్యంలో గురువారం లింగిశెట్టి దశదిన కర్మను పురస్కరించుకొని సంతాపసభ స్వగృ హం వద్ద జరిగింది. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎంపి నందిగం సురేష్, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్‌తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పలువురు హాజరై లింగిశెట్టి చిత్రపటానికి నివాళులర్పించారు. లింగిశెట్టి సేవలను కొనియాడారు. లింగిశెట్టి కుమారులు రామాంజనేయులు, బాలాజీ, రామకృష్ణ తనతండ్రితో ఉన్న అనుబంధాన్ని తెలిపారు.

పెంచిన ధరలు తగ్గించాలి

విశాలాంధ్ర-చీరాల: పౌరుల జీవన ప్రమాణాలు మెరుగవ్వకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల ధరలు పెంచేసి పేదలను తీవ్ర ఇబ్బం దులకు గురిచేస్తున్నారని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు.చీరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలంటూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. షేక్ జిలాని మాట్లాడుతూ పౌరులఆర్థిక పరిస్థితులు మెరుగవ్వకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్,పెట్రోల్,డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి పేద ప్రజలనుతివ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఐదు వందలు ఉండే గ్యాస్ సిలెండర్ ధర ప్రస్తుతం పన్నెండు వందల యాభై రూపాయలు అయ్యిందని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెత్తపై చెత్త పన్ను, ఆస్థి పన్నులు వేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధరలను నియంత్రించక పోతే దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని అన్నారు. షేక్ నజీర్, రషీద్, అన్వర్, ఇబ్రహీం, అజీమ్, బుజ్జి, జిలాని, భాషా పాల్గొన్నారు.

అద్దంకి ఎమ్మెల్యేను కలిసిన యద్దనపూడి గ్రామస్తులు

విశాలాంధ్ర-యద్దనపూడి:గ్రామానికి చెందిన టిడిపి నాయకులు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను గుంటూ రులోని పెళ్లి వేడుకలో మర్యాద పూర్వకంగా కలిశారు. రవికుమార్ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. టీడీపీ బలో పేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చిన్న చిన్న మనస్పర్థలు ఉన్న సర్దుకుపోవాలని గ్రామస్తులకు తెలిపినట్లు తెలిపారు. టీడీపీ నేతలు కనపర్తి నాగేశ్వరరావు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాజీ వలి మండల వాణిజ్య విభాగ కార్యదర్శి సూరిశెట్టి శ్రీనివాసరావు రాయుడు జంపని వీరయ్య సూరిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-బల్లికురవ: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గురువారం బల్లి కురవ నాలుగు రోజుల కూడ లిలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు విస్తృ తంగా వాహన తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి సీతామహాలక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనాలలో అక్రమ మద్యం,డబ్బు తరలిస్తే వారిపై చట్టమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాల్లో ఎవరైనా ఓటర్లకు డబ్బు,మద్యం పంపిణీ చేసిన ప్రలోభాలకు,భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చర్యలు తప్పవు అన్నారు.ఈ తనిఖిలలో ఏఎస్ఐ బాలకృష్ణ ఉన్నారు.

రైతు విభాగం అధ్యక్షుడిగా పేరయ్య

విశాలాంధ్ర-బల్లికురవ: బాపట్ల జిల్లా రైతు విభాగం అధ్యక్షుడిగా సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్యను నియమిస్తూ రాష్ట్ర వైసీపీ కార్యాలయం అధికా రికంగాప్రకటించింది. దీంతో గురువారం పేరయ్యకు ఎంపీడీవో సిహెచ్ కృష్ణ, తాసిల్దార్ సీతారత్నం, ఈఓపిఆర్డి సీతామహాలక్ష్మి, సర్పంచులు ధూళిపాళ్ల బుల్లిరామయ్య,ఏల్చూరి శివపార్వతి హరిబాబు, పసల అంజలి నాగేశ్వరరావు,మేడ జయలక్ష్మి, బందారు వెంకయ్యమ్మ గురవయ్య ,మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి, ఎంపీటీసీలు, అధికారులు అభినందనలు తెలిపారు. తన నియమకానికి కృషిచేసిన వైసీపీ అద్దంకి ఇంచార్జి బాచిన కృష్ణ చైతన్యకు పేరయ్య కృతజ్ఞతలు తెలిపారు. రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై పొదుపు సంఘాలకు అవగాహన

విశాలాంధ్ర-బాపట్ల రూరల్: మండలంలోని అప్పికట్ల, సూర్యలంక గ్రామాలలో ఆర్థిక అక్షరాస్యతపై డి ఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ బి.అర్జున్ రావు పొదుపు సంఘాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సభ్యులు పొదుపు గ్రూపులు ప్రారంభించినప్పుడు ఎంత పొదుపులు కడుతున్నారు అనే విషయాలు తెలసుకోవాలన్నారు. ప్రతి గ్రూపు లోన్ సమానంగా పంచుకునే విధంగా కాకుండా జీవనోపాదులు పెంపొందించు కొనుటకు ఉపయోగించుకోవాలని తెలిపారు. అలానే పొదుపులో ఎక్కువ మొత్తాలు నిల్వ ఉండకుండా వాటిని కూడా సభ్యుల అవసరాలకు వాడుకోవాలన్నారు. గ్రూప్‌లో ప్రతి సభ్యురాలు చేపట్టిన జీవనోపాధి కార్యకలాపాలను, బ్యాంకు వడ్డీలను, ఆర్థికంగా ఎదగడానికి జీవనోపాధుల కల్పన ఎలా ఉందో సభ్యురాలి వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం లక్షణాచారి,ఏ.పి.ఎం డి.సురేష్,సి.సి లు కె.ప్రకాష్ యన్.శివరాం ప్రసాద్, ఏ.రత్నరాజు వి.ఓ.ఎలు, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-చీరాల: శాసనమండలి ఎన్నికలలో ప్రిసైడింగ్ ఆఫీసర్ల బాధ్యత అత్యంత కీలకమైనదని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు అన్నారు.ప్రిసైడింగ్ ఆఫీసర్లు,సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు గురువారం చీరాల పురపాలక సంఘం కార్యాలయంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలలో బ్యాలెట్ బాక్సుల నిర్వహణపై అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని, ఎన్నికలు సమర్థంగా నిర్వహించడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలని అన్నారు. పిఓల విధులు,పోలింగ్ సామగ్రి, ఎన్నికల ముందు నిర్వహించాల్సిన ప్రక్రియ, బ్యాలెట్ బాక్సులు సీజ్ చేసే విధానంపై అధికారులు అవగాహన పొందాలని, బ్యాలెట్ పత్రాల వినియోగం,డిక్లరేషన్ ప్రక్రియ చాలా ముఖ్యమని అన్నారు. ఎన్నికలలో పిఓలు బాధ్యతగా వ్యవహరించాల్సిన తీరుపై ఆయన అవగాహన కల్పించారు. ఎన్నికలు సమర్థంగా నిర్వహించడానికి శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని, బాపట్ల జిల్లా పరిధిలోని 13 మండలాలలో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలననుసరించి పిఓలు, ఏపిఓలు విధులు నిర్వహించాల్సి ఉందని, ఎన్నికల సామగ్రి తరలించడంలోనూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. బ్యాలెట్ బాక్సుల వినియోగం,ఎన్నికలలో బ్యాలెట్ పత్రాల వినియోగం,డిక్లరేషన్ ప్రక్రియ పక్కాగా చేపట్టాలని,టెండర్ బ్యాలెట్ వంటి అంశాలపై అధికారులు అవగాహన కలిగివుండాలని,ఎన్నికల ముందు ఎన్నికల సామాగ్రి తరలింపు,ఎన్నికల తదుపరి బ్యాలెట్ బాక్సులు అత్యంత భద్రతల మధ్య తరలించాల్సివుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డిఓ పి.సరోజిని, బాపట్ల ఆర్డిఓ జి రవీందర్,పిఓలు, ఏపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవాకార్యక్రమాలే రోటరీ క్లబ్ లక్ష్యం

విశాలాంధ్ర-అద్దంకి: సామాజిక సేవాకార్యక్రమాలే లక్ష్యంగా చేసుకొని రోటరీ క్లబ్‌ను స్థాపించడం జరిగిందని రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ రోటరీ దినోత్సవం సందర్భముగా గురువారం అద్దంకిలోని చిన్ని మురళీకృష్ణ కార్యాలయం నందు రోటరీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా రోటరీ వ్యవస్థాపకలు పాల్ హారీస్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భముగా సందిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ 118 సంవత్సరాల క్రితం స్థాపించిన రోటరీ ఇంటర్‌నేషనల్ ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలలో శాఖలు కలిగి 200 బిలియన్ డాలర్లు ఖర్చు చేసి పోలియో నిర్మూలన మొదలగు అనేక సామాజిక సేవాకార్యక్రమాలను నిర్వహించారన్నారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి చిన్ని మురళీకృష్ణ,సభ్యులు తమ్మన శ్రీనివాసరావు,లేవీ ప్రసాద్,మన్నం త్రిమూర్తులు,పువ్వాడ రామకోటేశ్వరరావు,చుండూరి మురళీసుధాకర్ ,జ్యోతి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధిత కుటుంబాన్ని పరామర్శ

విశాలాంధ్ర-పిట్టలవానిపాలెం: ఇటీవల మండలంలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన గుండుబోయిన వీరరెడ్డి పూరిల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైన సంఘటన జరిగింది.ఈ నేపథ్యంలో జరిగిన సంఘటన పై గురువారం పిట్టలవానిపాలెం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సోపాటి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి.స్వామి రెడ్డి, తెలుగు మహిళా కమిటీ సభ్యులు రాజ్యలక్ష్మి (చందోలు), కంచర్ల అనూష (పిట్టలవానిపాలెం) తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి యానెట్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి ముఖ్యంగా కావలసింది కూడు, గూడు, గుడ్డ అన్ని అలాంటివి అగ్నికి కాలిపోవటం చాలా దురదృష్టకరం, చాలా బాధాకరమన్నారు.

యాదవ సత్రంలో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-అద్దంకి: మార్చి 7న జరగనున్న శింగరకొండ శ్రీప్రసన్నాం జనేయ స్వామి తిరునాళ్ళకు వచ్చు భక్తులకు శింగర కొండ ఉన్న శ్రీకృష్ణ యాదవ అన్నదాన సత్రంలో తాము ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాలంటీర్ల ద్వారా ఉచిత భోజనం వంటి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు యదవ పెద్దలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం వారు అద్దంకిలో సమావేశం ఏర్పాటు చేసి తిరునాళ్ళకు సత్రం వద్ద చేపట్టబోయే సేవా కార్యక్రమాలను చర్చించారు. సత్రం కమిటీ ఎటువంటి అభివృద్ధి కార్యక్రమలు చేపట్టకపోవడంతో కమిటీని నియోజకవర్గ యాదవ పెద్దలు, విశ్రాంత యాదవ ఉద్యోగులు గతనెల 22న జరిగిన సమావేశంలో పాలకవర్గాన్ని రద్దు చేసి, తిరుణాళ్ళలో సేవా కార్యక్రమలు నిర్వహించడానికి 15మంది వాలంటీర్లను నియమించినట్లు తెలి పారు. మిద్దెబోయిన ఆంజనేయులు, మిద్దెబోయిన శ్రీనివాసరావు, జువ్వి రాము, గుమ్మా లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రతిభ ఉంటే విజయం మీ వెంటే: కోన

విశాలాంధ్ర-బాపట్లటౌన్: ప్రతిభ విజయం మీ వెంటే ఉంటుందని ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. గురువారం భావపూరి విద్యాసంస్థలు నిర్వహించిన సిఈడిఎం టాలెంట్ టెస్ట్‌లో మెరిట్ సాధించిన పలువురు విద్యార్థులు బహుమతులను అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ విద్యారంగంలో ప్రతిభ ఉన్నవారికి పురస్కారాలే కాక ఉన్నత ఉద్యోగ అవకాశాలను చేజిక్కించుకోవడం సులభతరంగా ఉంటుందని సూచిం చారు. అలాగే టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బాపట్ల ఎడ్యు కేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాస్ రావు రూ. 10 వేల బహుమతిని అందజేసి విద్యార్థులను అభినందించారు.భావపూరి విద్యాసంస్థల డైరెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఆటో-బైక్ ఢీ... వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-జె.పంగులూరు: లారీని ఓవర్ టేక్ చేయబోయి ఆగివున్న ఆటోని ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన ఘటన గురువారం సాయంత్రం జరిగింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న సుబ్బారెడ్డికి కాలు విరిగింది. సుబ్బారెడ్డి మండలంలోని జనకవరం దగ్గర్లోని ఎర్రవాగు చప్టా దగ్గర లారీని ఓవర్ టేక్ చేయబోయి ఆగివున్న ఆటోని ఢీ కొనడంతో కాలు విరగడంతో ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. సుబ్బారెడ్డి స్థానిక వైసీపీ నాయకులు మాజీ కొండమూరు సొసైటీ అధ్యక్షులు పరామర్శించారు.

వైసీపీలో కోటిరెడ్డి, రవికి జిల్లా పదవులు

విశాలాంధ్ర-జె.పంగులూరు: రాబోయే వచ్చే ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని అధికార వైసీపీ జిల్లాలో పార్టీ పదవులు ప్రకటించింది. వీటిలో పంగులూరు మండలానికి చెందిన పులికం కోటిరెడ్డికి జిల్లా వైయస్సార్ సేవాదళ్ అధ్యక్షుడిగా, జంపాని రవిని జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా నియమించారు. పులికం కోటిరెడ్డి గతంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా పనిచేశారు. రాజకీయ అనుభవంతో పాటు, పరిపాలన అవగాహన కూడా ఉండటంతో పార్టీలో సీనియర్ నాయకులుగా కొనసాగుతున్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన జంపానీ రవి అనతి కాలంలోనే పంగులూరు మండలంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుడుగా ఎదిగాడు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే మండలంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. తరువాత అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. పులికం కోటిరెడ్డికి, జంపానీ రవికి, పార్టీ జిల్లా స్థాయి పదవులు రావడంపై పార్టీలో నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దేశమ్మతల్లి హుండీ చోరీ

విశాలాంధ్ర-భట్టిప్రోలు: గ్రామ దేవత ఆలయంలో హుండీ పగులకొట్టిన దుండగులు నగదును అపహరించుకు పోయిన సంఘటన మండలంలోని గొరిగపూడిలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం మండలం లోని గొరిగపూడి గ్రామ దేవత దేశమ్మతల్లి దేవాల యంలో పూజలు నిర్వహించిన అనంతరం పూజారి బుధవారం రాత్రి తాళాలు వేసి వెళ్ళడం జరిగింది. గురవారం దేవాలయం తెరచిన పూజారికి హుండీ పగులకొట్టి ఉండడాన్ని గమనించి గ్రామస్తులకు సమాచారం అందించడంతో స్థానికులు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. క్లూస్ టీం ఎస్.ఐ. శ్రీనివాసరావు, క్రైంటీం ఏఎస్ఐ దానయ్య, హెడ్ కానిస్టేబుల్ మదులు గురువారం దేవాలయంలో వేలిముద్రలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. హుండీలో భక్తులు విరాళంగా అందజేసిన నగదు రూ.లక్ష వరకు ఉంటుందని స్థానికులు తెలిపారు.

ట్యాక్స్ చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు

విశాలాంధ్ర-భట్టిప్రోలు: వాహన దారులు ప్రభుత్వానికి చెల్లించవలసిన ట్యాక్స్‌ను చెల్లించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాపట్ల జిల్లా మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసన్నకుమారి హెచ్చరించారు. వాహనాల తనిఖీలో భాగంగా గురువారం భట్టిప్రోలు, కొల్లూరు, చెరుకుపల్లి మండలాల్లో వాహనాలను తనిఖీ చేసి 10 వాహనాలకు రూ. 1.60 లక్షలు అపరాద రుసుం విధించామన్నారు. వాహనాలకు సంబంధించి పెం డింగ్‌లో ఉన్న ట్యాక్స్‌ను తక్షణమే చెల్లించి సహకరించాలని ఆమె కోరారు.

పాల ఉత్పత్తిదారులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు మండల పరిధిలోని దొప్పలపుడి, గోళ్ళమూడి పాడు, వెల్లలూరు గ్రామాల్లో ఇటీవల సహకార సంఘాలకు పాలు పోయుచు మరణించిన పాల ఉత్పత్తిదారుల వారసులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చెక్కులను గురువారం సంగం డెయిరీ తరుపున ఆయన అందజేశారు. మట్టి ఖర్చుల నిమిత్తం అదనముగా ఒక్కొక్కరికి రూ.10 వేలు సంగం డెయిరీ ద్వారా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ ప్రొక్యూర్మెంట్ సీనియర్ మేనేజర్ పాతూరి ఆదినారాయణ మాట్లాడుతూ సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల సరేంద్ర కుమార్, సంగం డెయిరీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఉన్నత స్థాయికి చేరుకుంటుందని తెలిపారు. ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో రోజువారి పాల సేకరణ 7,50,000 లీటర్లు దాటిందని, అలాగే జిల్లా వ్యాప్తంగా పాల సేకరణ కేజీ వెన్న ధరను రూ.750ల నుంచి రూ.780లు ఈ నెల 11 నుంచి చెల్లిస్తున్నట్లు తెలిపారు. ప్రొడ్యూసర్ వెల్ఫేర్ స్కీం ద్వారా ఎవరైతే రైతు సభ్యత్వం తీసుకొని రెండు సంవత్సరాలలో సంవత్సరానికి 150 రోజులు 150 లీటర్లు పాలు పోయూచు మృతి చెందితే వారి నామిని ఎవరైతే ఉన్నారో వారికి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మట్టి ఖర్చులు రూ.10 వేలు అదనంగా చెల్లిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలు గనక పాలు పోసినట్లయితే ఇంకొక రూ.15 వేలు ఎక్కువ చెల్లిస్తున్నట్లు తెలిపారు. అలాగే పశు సంక్షేమ పథకం ద్వారా ఎవరైతే పాల ఉత్పత్తిదారులు వారి పశువులను నమోదు చేయించుకుంటారో వారికి సంఘం డెయిరీ ద్వారా 40 శాతం రాయితీ, వారు పాలు పోయి అనుబంధం సంస్థల ద్వారా 20 నుండి 30 శాతం రాయితీ లభిస్తుందని చెప్పారు. ఇటీవల తొట్టెంపూడి గ్రామంలో అర్హులైన రైతులు 11 మందికి మేలి జాతి పశువుల కొనుగోలుకు బ్యాంకు ద్వారా పశువుల లోన్ కల్పించడం జరిగిందని, వీరికి డెయిరీ ద్వారా వడ్డీ రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ కోఆర్డినేటర్ వి.సందీప్ కృష్ణ, ఫీల్డ్ సూపర్‌వైజర్ బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోషకాలు సక్రమంగా సరఫరా జరగాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో అంగన్ వాడీ కేంద్రాలకు నాణ్యమైన పోషక వస్తువులు సక్రమంగా సరఫరా జరిగేలా సంబంధిత సరఫరా ఏజెన్సీలను సమన్వయం చేసుకొంటూ నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి కలక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అంగన్ వాడీ కేంద్రాలకు పోషక వస్తువులు సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పోషక వస్తువులైన వైయస్సార్ పోషణ కిట్లు, ఫోర్టిఫైడ్ రైస్, నూనే, కందిపప్పు, క్రోడి గుడ్లు నిర్దేశిత పరిమాణంలోనూ, నాణ్యతగా ఉండేలా సిడిపిఓలు తప్పని సరిగా పరిశీలించాలన్నారు. ఫోర్టిఫైడ్ రైస్, కంది పప్పు, నూనే అంగన్ వాడీ కేంద్రాలకు యండియు యూనిట్ల ద్వారా సకాలంలో సరఫరా జరిగేలా పౌర సరఫరాల సంస్థ, పౌర సరఫరాల శాఖాధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వైయస్సార్ పోషణ కిట్లు, క్రోడిగుడ్లు నిర్దేశిత తేదీలలో ఏజెన్సీలు సక్రమంగా సరఫరా చేయాలన్నారు. గర్భిణీలు, చిన్నారులు ముఖ్యంగా, రక్తహీనత గర్భిణీలు, బరువు తక్కువ ఉన్న చిన్నారులు ఖచ్చితంగా అంగన్ వాడీ కేంద్రాలలో పోషకాహారం తీసుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్వో చంద్ర శేఖర రావు, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ మనోరంజనీ, జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ లక్ష్మీ, జిల్లా పౌర సరఫరాల అధికారిణి పద్మశ్రీ, జిల్లా వైద్యశాఖాధికారి డా. శ్రావణ కుమార్, సిడిపిఓ లు, పోషక వస్తువులు సరఫరా ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రక్తహీనత నివారణపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-భట్టిప్రోలు: మహిళల్లో రక్తహీనత లోపం నివారిరణకు వైద్యులు దృష్టి సారించాలని స్టేట్ కన్సల్టెంట్ బృదం సభ్యులు గురువారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనత లోపం నివారణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలు గుడ్లు, పాలు, ఆకు కూరలు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని భుజించాలన్నారు. అంగన్‌బాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని తీసుకుని వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల పరిదిలో ఎంత మంది గర్భిణీలకు రక్త పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. 26 మంది గర్భిణీలకు రక్త పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత కలిగిన గర్భిణీలకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. స్టేట్ కన్సల్టెంట్ బృందం సభ్యులు ఎస్. అరుణకుమారి, లక్ష్మణ్, పిహెచ్‌సి వైద్యురాలు కె. రామలక్ష్మీ, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KOMMANABOYINA KRISHNA RAO** (Old Name) S/o. KOMMANABOYANA SUBBAIAH, R/o. D.No.3-34, Chinna Bazar, Kunkalamarru Village, Karamchedu Mandal, Bapatla District - 523168, A.P, have changed my name to **KOMMANABOYANA KRISHNAIAH.** Hereafter my name is known as **KOMMANABOYANA KRISHNAIAH.**

CHANGE OF NAME

I, **KOMMANABOYINA ANJAMMA** (Old Name) W/o. KOMMANABOYANA KRISHNAIAH, R/o. D.No.3-34, Chinna Bazar, Kunkalamarru Village, Karamchedu Mandal, Bapatla District - 523168, A.P, have changed my name to **KOMMANABOYANA ANJAMMA.** Hereafter my name is known as **KOMMANABOYANA ANJAMMA.**

CHANGE OF NAME

I, **SHEORATRI SUBBA RAO** (Old Name) S/o. SIVARATHRI CHENCHAIAH, R/o. D.No.2-34, Darsi Village, Martur Mandal, Bapatla District - 523260, A.P, have changed my name to **SIVARATHRI SUBBA RAO.** Hereafter my name is known as **SIVARATHRI SUBBA RAO.**

CHANGE OF NAME

I, **SHEORATRI RAVEENDRAMMA** (Old Name) W/o. SIVARATHRI SUBBA RAO, R/o. D.No.2-34, Near Pandu Ranga Temple, Darsiagraharam Village, Martur Mandal, Bapatla District - 523260, A.P, have changed my name to **SIVARATHRI RAVENDRAMMA.** Hereafter my name is known as **SIVARATHRI RAVENDRAMMA.**